www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 13 మార్చి 2025
5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలకు..

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

పాఠశాల స్థాయి నుంచే ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని మునిపల్లి ఎస్‌బిఐ మేనేజర్ పి.ఎస్.రాంజీ విద్యార్థులకు సూచించారు. మునిపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో బుధవారం హెచ్‌ఎం,యాగా ఏడుకొండలు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న 35 మంది విద్యార్థులకు పరీక్షా సామగ్రిని ఎస్‌బిఐ తరపున మేనేజర్ రాంజీ విద్యార్థులకు అందజేశారు. పరీక్షా సామగ్రిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని రాంజీ కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షా సామగ్రి అందజేస్తున్న రాంజీ

నామినేటెడ్ పదవులపై నజర్..

- పిఎసిఎస్, ఎఎంసి కమిటీలపై కన్ను
- ఆశవహుల ఎదురుచూపులు..

ప్రజాశక్తి -మామిడికుదురు

కూటమి ప్రభుత్వం ఐదేళ్ల పాలనకు గాను ఇప్పటికే ఏడాదికాలం పూర్తి కావొస్తోంది. నియోజకవర్గ స్థాయిలో వ్యవసాయ మార్కెట్ కమిటీలు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, దేవాదాయ ధర్మాదాయ శాఖలో ఉన్న పలు దేవాలయాలకు ధర్మకర్తల మండలి నియామకాలు, పిహెచ్‌సి అభివృద్ధి కమిటీల నియామకాలు చేపట్టవలసి ఉంది. వీటి కోసం కూటమి ప్రభుత్వ విజయానికి అహర్నిశలు కృషి చేసిన జనసేన, బిజెపి, టిడిపి నాయకులలో ఆశావహులు పదవుల కోసం పైరవీలు చేస్తూ ఎదురుచూపులు చూస్తున్నారు. కూటమిలో పార్టీ విజయం తరువాత వచ్చిన వారిని కాక, సీనియర్లతో పాటు జూనియర్ నాయకులను కూడా ప్రోత్సహించాలని వారు కోరుతున్నారు.

అప్పనపల్లి బాల బాలాజీ దేవస్థానం

అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ

వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిస్థితి ఇలా..

జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో 9 వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్లకు గత నెలలో ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేసింది. రాజోలు నియోజకవర్గంలో రాజోలు ఎ ఎంసి బిసి మహిళకు, పి.గన్నవరం నియోజకవర్గ పరిధిలో అంబాజీపేట ఒసి జనరల్, నగరం ఎస్‌సి మహిళ, కొత్తపేట నియోజకవర్గ పరిధిలో కొత్తపేట బిసి జనరల్, ఆలమూరు ఒసి మహిళకు కేటాయి ంచారు. అమలాపురం, ముమ్మిడివరం, రామచం ద్రపురం, మండపేట మార్కెట్ కమిటీలకు రిజర్వే షన్లు కేటాయించారు. ఎఎంసి చైర్మన్‌లకు ఎం ఎల్ ఎ తరువాత ఒక స్థాయి ఉంటుంది. వైసిపి ప్రభు త్వం వీటిని పూర్తిగా నిర్వీర్యం చేసింది. ఎఎం సిలకు పాలకవర్గాలను ఏర్పాటు చేసినా అక్కడ కార్యకలా పాలు చేపట్టడానికి నిధులు లేక వారు ఉత్సవ విగ్ర హాలుగా మారారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎఎంసిలకు పాలకవర్గాలు ఏర్పా టు చేసి రైతులకు ప్రయోజనకారిగా ఉండేలా వ్యవస్థలను గాడిన పెట్టేలా కార్యాచరణ చేపట్టాలని కోరుతు న్నారు.

పిఎసిఎస్‌లకు కమిటీలతో కాలయాపన

జిల్లాలో 166 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉండగా గత ప్రభుత్వం వాటికి ఎన్నికలు నిర్వహించకుండా త్రి సభ్య కమిటీల ఏర్పాటుతో నెట్టుకు వచ్చి కాలయాపన చేశారు. మళ్లీ కూటమి ప్రభుత్వం వీటికి ఎన్నికలు నిర్వహిం చకుండా ఆ బాటలోనే పయనిస్తోంది. ఇప్పటికైనా రాజకీయ ప్రమేయం లేకుండా రైతులను భాగస్వామ్యంతో ఎన్నికలు నిర్వహించి పూర్వ వైభవం తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.

దేవాలయాల చైర్మన్ కోసం పైరవీలు

జిల్లావ్యాప్తంగా పలు ప్రముఖ దేవాలయాలలో ధర్మకర్తల మండలి చైర్మన్‌గిరీ కోసం కూటమి శ్రేణులతో పాటు బయట వ్యక్తులు పైరవీలు సాగిస్తున్నారు. జిల్లాలో ఎంఎల్‌ఎ తర్వాత అంత ప్రాధాన్యత సంతరించుకున్న ప్రముఖ దేవాలయాలు అంతర్వేది శ్రీలక్ష్మీ నరసింహ స్వామి, అప్పనపల్లి శ్రీబాల బాలాజీ దేవస్థానం, అయినవిల్లి సిద్ది వినాయక స్వామి, మురమళ్ల వీరేశ్వరస్వామి, వాడపల్లి వెంకటేశ్వర స్వామి, మందపల్లి శ్రీమందేశ్వర స్వామి, దాక్షారామం భీమేశ్వర స్వామి ఆలయంతోపాటు ప్రతి మండలములో గ్రూపు దేవాలయాలకు ధర్మకర్తల మండలి నియామకం చేపట్టాల్సి ఉంది. ఈ నామినేటెడ్ పదవుల కోసం ఇంకా ఎన్నాళ్లు వేచి ఉండాలో అని ఆశావహులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది.

రోడ్డు ప్రమాదాల నివారణకు కార్యాచరణ

ప్రజాశక్తి - రావులపాలెం

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు కొత్తపేట డిఎస్‌పి సుంకర మురళీ మోహన్ తెలిపారు. సిద్ధాంతం వద్ద నుంచి పొట్టిలంక వరకు 216 బి జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగడానికి ఆస్కారం ఉన్న బ్లాక్ స్పాట్లను రావులపాలెం టౌన్, రూరల్ సిఐలు శేఖర్ బాబు, సిహెచ్.విద్యాసాగర్ తో కలిసి బుధవారం పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. బ్లాక్ స్పాట్స్ గా గుర్తించిన గోపాలపురం, మల్లయ్యదొడ్డి, ఈతకోట, చొప్పెల్ల, పొట్టిలంక తదితర ప్రాంతాల్లో పోలీసు హెచ్చరిక బోర్డులు, స్టాపర్లు, బ్లింకర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే రావులపాలెం ఆర్‌టిసి బస్టాండ్లో చోరీలు, నేరస్తుల కదలికలను గుర్తించేందుకు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆర్‌టిసి అధికారులకు సూచించారు. ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు. ఆలమూరు: మండల పరిధిలో జొన్నాడ నుంచి మడికి వరకు 9 కి.మీ మేర క్షేత్రస్థాయిలో ప్రమాద స్థలాలను సిఐ సిహెచ్.విద్యాసాగర్ తో కలిసి డిఎస్‌పి ఎస్.మురళీమోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధి జాతీయ రహదారిపై 7 అధికారిక డివైడర్లు ఉన్నాయన్నారు. ఈ ప్రదేశాలలో పూర్తిస్థాయిలో ప్రమాదాలు అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై స్థానికుల నుంచి సమాచారం సేకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే చెముడులంక హైస్కూల్, చెముడులంక పరిధి, మడికి మార్కెట్ ప్రదేశాలలో ప్రమాదాలకు జరిగే ప్రమాదాల నివారణకు పరిష్కార విద్యుదీకరణ డివైడర్ల వద్ద లైట్లు ఏర్పాట్లు చేయాలని స్థానికులు అడిగారన్నారు. అలాగే చొప్పెల్ల నుండి మడికి వరకు సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారన్నారు. దీనిపై జాతీయ రహదారి అధికారులతో మాట్లాడతామని ఆయన తెలిపారు. అలాగే జొన్నాడ సెంటర్ వద్ద జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మాణంలో జాప్యం పైన ఆయన ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఎం.అశోక్, ఎస్.రాము, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రావులపాలెం బస్టాండ్ ను పరిశీలిస్తున్న డిఎస్‌పి

వైసిపి ఆధ్వర్యంలో 'యువత పోరుబాట'

ప్రజాశక్తి - అమలాపురం

వైసిపి పిలుపు మేరకు యువత పోరు బాట నిరసన కార్యక్రమం జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించారు.. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ డిఆర్ఒ రాజకుమారికి వైసిపి నేతలు అందజేశారు. వైసిపి యువత పోరుబాట కార్యక్రమంలో జిల్లాకు చెందిన నియోజక వర్గాలకు చెందిన ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పినిపే విశ్వరూప్, ఎంఎల్‌సి కుడిపూడి సూర్య నారాయణరావు, జెడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణు గోపాలరావు, మాజీ ఎంఎల్‌ఎలు గొల్లపల్లి సూర్యా రావు, చిర్ల జగ్గిరెడ్డి, పిల్లి సూర్య ప్రకాష్. పొన్నాడ సతీష్ కుమార్, పాముల రాజేశ్వరి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి చెల్లిబోయిన శ్రీనివాసరావు. సంసాని బుల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

నిరసన ర్యాలీలో పాల్గొన్న వైసిపి నేతలు, నిరుద్యోగులు విద్యార్థులు

పాఠశాలలో భోజనశాల ప్రారంభం

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని ముక్తేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థుల భోజనశాలను జిల్లా విద్యా శాఖాధికారి యస్.కె.సలీంబాషా ప్రారంభించారు. 1975-80 వ బ్యాచ్ కు చెందిన పూర్వవిద్యార్థుల సౌజన్యంతో ఈడైనింగ్ హాలును నిర్మించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ ఇటువంటి దాతల సమన్వయంతో పాఠశాలలోని పిల్లలందరి కోసం చక్కని భోజనశాలను ఏర్పాటు చేయడంతో ప్రధానదాత అంబటిమురళీ మోహన్ రావు కృషిని కొనియాడారు. ఆయన చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిమ్మకాయల గణేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తపేట, అమలాపురం డివిజనల్ ఉప విద్యాశాఖాధికారులు పి.రామలక్ష్మణ మూర్తి, గుబ్బల సూర్యప్రకాశం, అయినవిల్లి మండల విద్యాశాఖాదికారులు కె.వెంకటేశ్వరావు, పెచ్చెట్టి శ్రీనివాస్, అల్లవరం మండల విద్యాశాఖాధికారి కె. కిరణ్ బాబు, యస్‌టియు జిల్లా అధ్యక్షులు పి. దొరబాబు, కోశాధికారి నేరేడుమిల్లి సత్యనారాయణ, యుటిఎఫ్ అధ్యక్షులు ఈశ్వరరావుచ, స్కూలు కమిటీ ఛైర్మన్ యడ్లలక్ష్మీ దుర్గ , మెంబర్లు, పూర్వవిద్యార్థులు, స్థానిక పాఠశాల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

జడ్‌పి ఉన్నతపాఠశాల్లో భోజనశాల ప్రారంభిస్తున్న డిఇఒ

స్వయం ఉపాధికి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

బిసి కార్పొరేషన్, వెనుకబడిన తరగతుల వారికి స్వయం ఉపాధి కల్పనకు దరఖాస్తులు చేసుకోవాలని మేనేజింగ్ డైరెక్టర్, ఇడబ్ల్యూఎస్ (విజయవాడ) బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆర్ధికంగా వెనుకబడిన తరగతులు వారికి అనగా ఆర్యవైశ్య, రెడ్డి, క్షత్రియ, బ్రాహ్మిణ, ఇబిసి సామాజిక వర్గాలకు, అదేవిధంగా మేనేజింగ్ డైరెక్టర్, కాపు కార్పొరేషన్, కాపు సామాజిక వర్గం కాపు, తెలగ బలిజ, ఒంటరి వారికి చెందిన మహిళలకు భవిష్యత్తు యొక్క భరోసా పెంచేలా స్వయం ఉపాధి పథకం కింద టైలరింగ్ లో నిష్ణాన్నితులైన వారితో 45 నుంచి 90 రోజులలో శిక్షణ ఇచ్చి తదనంతరం కుట్టు మిషన్ ఇచ్చేందుకన్నారు. జిల్లాలో నియోజికవర్గంలో వారీగా ఆయా మండల, మున్సిపాలిటీలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నుంచి శిక్షణ కేంద్రములు ప్రారంభం అయినవని, అన్ని సచివాలయల పరిధిలో టైలరింగ్ ఈ-సేవలలో ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని అన్నారు. లబ్ధిదారులు ఈ నెల 22లోపు సచివాలయములలో ఈ-సేవలోని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మున్సిపల్ కమిషనర్, మండల పరిషత్ అభివద్ధి అధికారి కార్యాలయాలు వారు పేర్కొన్నారు.

మంత్రి లోకేష్‌తో ఎంఎల్‌ఎ సుబ్బరాజు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి స్థలం కేటాయింపు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి 3.20 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు చేసిందని ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక డాక్టర్ మోకా గణపతి రావు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాల నిర్మాణానికి సుమారు 3ఎకరాల 20సెంట్లు భూమిని కేటాయిస్తూ జి.ఒ.నెం. 84 జారీ చేసిందని ఆయన తెలిపారు. అనుమతుల కోసం పెండింగ్ లో ఉన్న సమస్యను విద్యాశాఖ మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించి ప్రిన్సిపల్ సెక్రటరీ ని ఆదేశించడం తో జి.ఒ ఉత్తర్వులు వెలువడ్డాయన్నారు. త్వరలోనే డిగ్రీ కళాశాల నిర్మాణానికి అవసరమైన చర్యలు ప్రారంభమౌతాయని ఆయన తెలిపారు. స్థలం కేటాయిస్తూ ఆదేశాలు జరిగింది చేసిన విద్యాశాఖ మంత్రి లోకేష్ ను ఎంఎల్ఎ సుబ్బరాజు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించారు. దీనితో ఈ ప్రాంత వాసుల హర్షం వ్యక్తంచేశారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 519 మంది ఎంపిక

ప్రజాశక్తి - కాట్రేనికోన

చెయ్యేరు శ్రీనివాస అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలల్లో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 519 మంది ఎంపికయ్యారని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డివిఎన్ఎస్.వర్మ బుధవారం తెలిపారు బెంగళూరుకు చెందిన హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, మదర్ వంటి 38 సంస్థలు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించాయన్నారు. 519 మంది ఫైనల్ ఇయర్ ఇంజినీరింగ్ విద్యార్థులు అత్యున్నత వార్షిక వేతనంతో ఉద్యోగాలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. .ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాస కుమార్ మాట్లాడారు. ఉద్యోగాలు సాధించిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ సి ఎల్ టెక్నాలజీ సంస్థ ప్రతినిధి సోను త్యాగి, వివిధ ప్రముఖ కంపెనీల హెచ్‌ఆర్ విభాగాల బృందం విద్యార్థుల నైపుణ్యాలను పరీక్షించి 519 మంది అర్హులకు నియామక పత్రములు అందజేశారు. కార్యకమం లో కళాశాల టిపిఒ బి.అరుణ్ కుమార్, కళాశాల ప్లేస్ మెంట్ విభాగ ప్రతినిధులు, కళాశాల పాలకవర్గ సభ్యులు సందీప్, వివిధ విభాగాధిపతులు , అధ్యాపకులు , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందుకుంటున్న 'శ్రీనివాస' ఇంజినీరింగ్ విద్యార్థులు

పరిశుభ్రత, సైబర్ నేరాలపై అవగాహన

చెయ్యేరులో ఇంజినీరింగ్ విద్యార్థులు పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. చెయ్యరు శ్రీనివాసా అటానమస్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వారం రోజుల స్వచ్ఛంద సేవా శిబిరం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా భాగంగా దత్తత గ్రామమైన చెయ్యేరు గ్రామం సమాజసేవ, పచ్చదనం - పరిశుభ్రత, పారిశుధ్య కార్యక్రమాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించుట, నైపుణ్యాభివృద్ధి వంటి సేవా కార్యక్రమాలు బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస కుమార్ ప్రారంభిస్తు చెయ్యేరు గ్రామాన్ని దత్తత తీసుకుని కళాశాల ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులైన విద్యార్థులు, సమాజ అవసరాల కనుగుణంగా ఆరోగ్యం, పారిశుధ్యం, గ్రామంలో పచ్చదనం వెల్లి విరిసేలా కార్యక్రమాలు చేపట్టారన్నారు. నేడు సమాజములో జరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్లైన్ ద్వారా లావాదేవీలలో జరుగుతున్న మోసాలు, అరి కట్టు విధానాన్ని మా కళాశాల విద్యార్థులు వివరించే ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగిం చుకోవాలన్నారు. సర్పంచ్ చెల్లి సురేష్ పర్యవేక్షణంలో కళా శాల ఎన్ఎస్ఎస్ పిఒ ఎం.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామంలో విద్యార్థులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో సేవా కార్యక్రమాలు విద్యార్థులు నిర్వహించడం పట్ల గ్రామప్రజలు విద్యార్థులును అభినందించారు.

బోధనా సామర్థ్యాల పరిశీలన

ప్రజాశక్తి - ఐ.పోలవరం

బుధవారం మురముళ్ల జడ్‌పి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలను లీడర్‌షిప్ ఫర్ ఈక్విటీ(ఎల్ఎఫ్ఇ) స్టేట్ అసోసియేట్ డైరెక్టర్ నేహానాయర్, ఎల్ఎఫ్ఈ సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ టి.విజయ, సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు పరిశీలించారు. నేహా నాయర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల్లో బోధనా సామర్థ్యాలను మెరుగు పర్చేందుకే టీచ్ టూల్ అబ్జర్వేషన్స్ పాఠశాలల్లో చేపట్టినట్లు తెలిపారు. 1,88.269 అబ్జర్వేషన్స్ పూర్తయ్యాయన్నారు. ఉపాధ్యాయుల టీచింగ్ విధానాన్ని 11,117 మంది శిక్షణ పొందిన టీచ్‌టూల్ అబ్జర్వర్స్ వారి అబ్జర్వేషన్స్ చేపట్టారన్నారు. 73,868 టీచర్స్ బోధనా శైలిని పరిశీలించామన్నారు. ప్రస్తుత అకడమిక్ విద్యా సంవత్సరంలో మార్చి నెలాఖరుల నాటికి 24,094 మంది టీచర్స్‌ను అబ్జర్వేషన్ చేయాల్సి ఉందన్నారు. టీచ్ టూల్ విధానంలో ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను అబ్జర్వర్స్ పరిశీలించి, టీచ్ టూల్ అబ్జర్వేషన్ మాన్యువల్‌కు అనుగుణంగా ఉందా లేదా అనే విషయాలను పరిశీలించి, డేటాను ఆన్‌లైన్ పొందుపరుస్తారన్నారు. ఈ డేటా ఆధారంగా ఉపాధ్యాయులు వారి బోధనా పద్ధతులను మెరుగు పర్చుకునేందుకు అనుగుణంగా టీచింగ్ మెథడ్స్‌ను రూపొందిస్తామన్నారు. జిల్లాలో 425 మంది యాక్టివ్ అబ్జర్వర్స్ ఉండగా 5,796 అబ్జర్వేషన్స్ పూర్తి ఎంఇవో రాంబాబు తెలిపారు. 35 మంది ఇన్‌యాక్టివ్ అబ్జర్వర్స్‌ను యాక్టివ్ అబ్జర్వర్స్‌గా మారాల్సి ఉందని అన్నారు. బోధనా పద్ధతుల్లో మరిన్ని మెరుగైన పద్ధతులను తీసుకుని వచ్చేందుకు, కాంప్లెక్స్ సమావేశాలను మరింత మెరుగ్గా తీర్చిదిద్దేందుకు క్షేత్ర స్థాయిలో కాంప్లెక్స్‌ల పనితీరును పరిశీలిస్తున్నట్లు ఎల్ఎఫ్ఇ ప్రోగ్రామ్ మేనేజరు టి.విజయ తెలిపారు. వారి వెంట ఎల్ఎఫ్ఇ తూర్పుగోదావరి, కోనసీమ జిల్లా కోఆర్డినేటర్లు ఆషిక్ ఆలీ బేగ్, వివేక్‌లు ఉన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న నేహా నాయర్

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఆలమూరులో మాట్లాడుతున్న పారా సంస్థ డైరెక్టర్ థామస్

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్ ఆవరణలో రావులపాలెం పారా సంస్థ, ఐసిడిఎస్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఐక్యరాజ్యసమితి మాజీ సభ్యులు, పారా సంస్థ డైరెక్టర్ థామస్ పల్లెతానం నేటి సమాజంలో జాతి నిర్మాణం, సమగ్రత, సామరస్యత, శాంతి పెంపొందించడంలో మహిళలదే ప్రథమ స్థానమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తున్నారని అన్నారు. అలాగే మహిళా సాధికారతయే జాతి సాధికారతని, కుటుంబానికి, సమాజానికి, దేశాభివృద్ధికి మహిళల సేవ, త్యాగం కృషి అభినంద నీయమన్నారు. కార్యక్రమంలో పారా సంస్థ కోఆర్డినేటర్ జి.దుర్గ, కార్యదర్శి కె.మోక్షంజలి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి, మహిళా పోలీస్ రత్నకుమారి, అంగన్‌వాడీలు, పలువురు మహిళలు పాల్గొన్నారు. **పి.గన్నవరం:** మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా సర్పంచ్ బొండాడ నాగమణి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవం నిర్వహించారు. సర్పంచ్ నాగమణితో పాటు మహిళా వార్డు సభ్యులు, పంచాయతీ పరిధిలో సచివాలయ మహిళా ఉద్యోగులను పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.



పి.గన్నవరంలో సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులకు సన్మానం

తడి పొడి చెత్తపై అవగాహన

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకి ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచ్ బొండాడ నాగమణి, పంచాయతీ కార్యదర్శి ఎన్‌వివి.సత్యనారాయణ మూర్తి అన్నారు. సర్పంచ్ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం తడి పొడి చెత్త సేకరణకు రెండు రంగుల డస్ట్ బిన్ లను గ్రామ పరిధి కుటుంబాలకు పంపిణీ చేసి వారికి అవగాహన కల్పించారు.

ఉమెన్ ఫ్రెండ్లీ అవార్డుకు ఆలమూరు ఎంపిక అభినందనీయం

ప్రజాశక్తి - ఆలమూరు

జిల్లా నుంచి ఉమెన్ ఫ్రెండ్లీ అవార్డుకు ఆలమూరు ఎంపిక కావడం అభినందనీయమని గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు వ్యాఖ్యానించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు బుధవారం ఆయన విచ్చేసి సర్పంచ్ నేలపూడి లావణ్య, కార్యదర్శి కె.మోక్షంజలిని పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఉమెన్ ఫ్రెండ్లీ అవార్డు పోటీలకు ఎంపిక కావడం గ్రామస్తుల అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జాతీయ స్థాయిలో ఉమెన్ ఫ్రెండ్లీ అవార్డును దక్కించు కోవాలని ఆయన ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో నాతి కుమార్ రాజా, వి.విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల శత వార్షిక ఉత్సవాలకు ఏర్పాటు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని వేగయమ్మపేట గ్రామంలో గల శ్రీ మహాలక్ష్మమ్మ హిందూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏర్పాటుచేసి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శత వార్షిక ఉత్సవాలు ఏర్పాటుకు బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామస్తులు, పూర్వవిద్యార్థులు గ్రామపెద్దలు ఆధ్వర్యంలో శత వార్సికోత్సవం నిర్వహించేందుకు సమావేశం నిర్వహించారు. 1928 సంవత్సరంలో శ్రీ రాజా శ్రీ వాడ్రెవు విశ్వాసుంధరరావు తల్లి పేరు మీద వేగయమ్మపేట గ్రామంలో మహాలక్ష్మమ్మ హిందూ ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేశారు. సమావేశం లో పూర్వవిద్యార్థులు, గ్రామస్తులు గ్రామపెద్దలు పాల్గొన్నారు

నిబంధనలు విరుద్ధంగా ఉన్న చెరువుల ధ్వంసం

ప్రజాశక్తి - అమలాపురం

జాతీయ హరిత ట్రిబ్యునల్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 438 ఆక్వా, చేపల చెరువులను త్వరగా ధ్వంసం చేయాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మత్స్య, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జాతీయ హరిత ట్రిబ్యునల్ నిబంధనలు ఉల్లంఘించిన చెరువుల ధ్వంసంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ హరిత ట్రిబ్యునల్ నిబంధనలు ఉల్లంఘించిన చెరువులలో ఇప్పటి వరకు 84 చెరువుల మాత్రమే ధ్వంసం చేశారన్నారు. మిగిలిన 354 చెరువులను ఏప్రిల్ 15 నాటికి పూర్తిగా ధ్వంసం చేసి నోటీసుల ద్వారా సంబంధిత రైతులకు పర్యావరణ జరిమానాగా ఎకరాకు రూ.10 వేలు, నీటి కాలుష్యానికి మరో రూ.10 వేలు చెల్లించాలని సూచించాలన్నారు. చెరువులు ధ్వంసానికి అవసరమైన జెసిబిలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ధ్వంసం చేసిన చెరువులు మరల పునరుద్ధరణకు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలని లేని పక్షంలో సంబంధిత విఆర్ఒ, ఎఫ్‌డిఒలు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి బి.కృష్ణారావు, జెసి టి.నిషాంతి, మత్స్యశాఖ జెడి ఎం.శ్రీనివాసరావు, కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వహరణ ఇంజినీర్ శంకర్రావు, తహశీల్దార్లు (మామిడి కుదురు) సుబ్రహ్మణ్యా చారి, మల్కిపురం శ్రీనివాసరావు, సఖినేటిపల్లి వెంకటేశ్వరరావు, ఎఫ్‌డిఒలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షకు 65 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫిజిక్స్-2, హిస్టరీ-2, ఒకేషనల్ పరీక్షకు సంబంధించి 65మంది గైర్హాజరయ్యారని పరీక్షల కస్టోడియన్ అధికారి డి.విజయ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్త పరీక్షల్లో భాగంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షకు మండలంలోని డాక్టర్ మోకా గణపతి రావు ప్రభుత్వ జూనియర్ కళాశాల, తార జూనియర్ కళాశాల, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలకు చెందిన మొత్తం 698మంది పరీక్షలు రాయవలసి ఉండగా 633 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారని ఆయన అన్నారు. 65 మంది గైర్హాజరయ్యారని అన్నారు. డాక్టర్ ఎంజిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 102మందికి 94 మంది హాజరు కాగా 8గురు, తార కళాశాలలో 192 మందికి 167 మంది హాజరు కాగా 25 మంది, గురుకుల పాఠశాలలో 229మందికి గాను 212 మంది హాజరు కాగా 17 మంది గైర్హాజరయ్యారని అన్నారు. అలాగే ఒకేషనల్ విద్యారు ్ధలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పరీక్షకు 175మందికి 160 మంది హాజరు కాగా 15మంది గైర్హాజరైనట్లు కస్టోడియన్ తెలిపారు.

అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ శ్రీనివాస ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్నదాన భవనాన్ని నిర్మిస్తున్నారు. దీని నిర్మాణానికి విజయవాడకు చెందిన సోమిశెట్టి ఆంజనేయులు, వారి కుటుంబ సభ్యులు రూ.1,01,116 బుధవారం ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరావుకు అందజేశారు. వీరికి స్వామివారి దర్శనం చేయించి తీర్ధ ప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలను తెలియజేశారు.

కార్టూ'నిజం'



గృహ నిర్మాణాలను పూర్తి చేయాలి

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో అసంపూర్తిగా నిలిచిపోయిన గృహ నిర్మాణాలను పూర్తి చేయు నిమిత్తం 10,767 మంది లబ్ధిదారులకు రూ 6 కోట్ల,53 లక్షలు అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం ప్రకటించిందని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల మేరకు ఆన్లైన్ సర్వే ప్రక్రియపై లబ్ధిదారులకు అవగాహన అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న గహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సాయం అందించడం జరుగు తుందని తెలిపారు. షెడ్యూల్ కులాల వారికి వెనుకబడిన తరగతుల వారికి రూ.50 వేలు, గిరిజన తెగల వారికి రూ.75 వేలు చొప్పున ఆర్థిక సహాయం అంది స్తారన్నారు స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ సాకారంలో భాగంగా 2029 నాటికి అందరికీ ఇల్లు ఏర్పర చాలనే ధఢ నిశ్చయంతో అసంపూర్తి ఇళ్ల నిర్మా ణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. ఇందు లో భాగంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0 లో ఇల్లు మంజూరై, ఇంకనూ వివిధ కారణాల మూలం గా వివిధ దశలలో నిర్మా ణంలో ఉన్న బిసి, ఎస్సి, ఎస్టిలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. యూనిట్ పెట్టుబడి సరిపోలేదని పలుమార్లు లబ్ధిదారుల విజ్ఞాపనలతో స్పందించిన ప్రభుత్వం అదనపు సహాయాన్ని ప్రకటించినదన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వులు జిఒ నెంబర్.9, మార్చి 10వ తేదీ 2025న విడుదల చేయడమైనదన్నారు. జిల్లాలో సుమారుగా 2016 నుంచి 2021 ఆర్థిక సంవత్సరం వరకు పిఎంఎవై 1.0 గ్రామీణ్, అర్బన్ పథకాలలో 10,767 మంది బిసి, ఎస్సి, ఎస్టిల గహాలు వివిధ దశలలో నిర్మా ణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. బిసిలు, ఎస్సి వర్గాలకు సంబంధించి జిల్లాలో 10,603 లబ్ధిదారుల గృహాలు అసంపూర్తిగా నిలిచాయని, గిరిజన తెగలకు సంబంధించి 164 మంది గృహాలు అసంపూర్తిగా ఉన్నట్లు గుర్తించామన్నారు. గృహనిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అద నంగా ఎస్సిలు, బిసిలు అందరికీ రూ.50 వేలు, ఎస్టిలకు రూ.75 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు, అయితే వీటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకొనే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారన్నారు. ఈ మేరకు లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేసుకోవడానికి తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు ఎంవి.నరసింహారావును కలెక్టర్ ఆదేశించారు. అలాగే గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమె నిటిస్, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు త్వరిత గతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవడంలో నిధుల మంజూరు కొరకు మధ్య వర్తులు, ఇతరులు మోసపూరిత మాటలు నమ్మరాదని, ఏమైన సమస్యలు ఉన్న యెడల సంబంధిత మండల గృహ నిర్మాణ కార్యాలయం ఎంపిడిఒ, మున్సిపల్ కమిషనర్లను సంప్రదించాలన్నారు. లబ్ధిదారులు అందరు ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ధి సదవకాశాన్ని వినియోగించుకొని తమ సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలనికలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు లాగిన్లు ఇస్తూ లక్ష్యాలు నిర్దేశించి సర్వే ప్రక్రియను వారంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కుల ధ్రువీకరణ లేని లబ్ధిదారులకు గ్రామ వార్డు సచివాలయం ద్వారా కుల ధ్రువీకరణ జారీకి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ పీడీ ఎంవి.నరసింహారావు, డిఎల్డిఒ రాజేశ్వరరావు, జిఎస్డబ్ల్యూఎస్ కోఆర్డినేటర్ సువిజయ్, డిఇలు, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

నరసాపురం బైపాస్ రోడ్డు భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని, జాతీయ రహదారులు వారు రహదారి అభివద్ధికి టెండర్లు జారీ చేసేందుకు వీలుగా అప్పగించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం అమలాపురం ఆర్డిఒ జాతీయ రహదారులు ఇంజినీర్లు, మల్కిపురం సఖినేటిపల్లి తహశీల్దార్లతో సమావేశం నిర్వహించి భూసేకరణ ప్రక్రియ అవార్డులు పాస్ చేయడం నష్టపరిహారాలు చెల్లింపు, భూములు సేకరణ అప్పగింత, కోర్టు కేసులు పెండింగ్ అంశాలపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ 98 శాతం భూసేకరణ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు గుడిమెల్లంక గ్రామంలో ఒక రైతు 2023 సెప్టెంబర్ లో తమ పొలం మధ్యలో బైపాస్ రోడ్డు వస్తున్నందున నష్టపరిహారాన్ని పెంచి ఇవ్వాలని కోర్టులో కేసు పెండింగ్లో ఉందన్నారు. ఇంకా వాదనల స్థాయికి రాలేదని అధికారులు, ఇంజినీర్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, అమలాపురం ఆర్డిఒ కె.మాధవి, జాతీయ రహదారులు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టి.నిక్కి క్రెజ్, సఖినేటిపల్లి తహశీల్దార్ వెంకటేశ్వరరావు, మల్కిపురం తహశీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

దాడి కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామంలోని ముస్లిం కాలనీలో మంగళవారం రాత్రి మైనార్టీ నాయకుడు జాఫర్ ఇంటిపై దాడి చేసిన కేసులో బుధవారం ముగ్గురు ని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. వారిలో వెంకటాయపాలెం గ్రామం బొడ్డువారి పేటకు చెందిన పోతురాజు వినీల్ కుమార్, ద్రాక్షారామం ముస్లిం కాలనీ కి చెందిన ఇద్దరు మైనర్లను వేలంపాలెం రైల్వే ట్రాక్ వద్ద అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామన్నారు. ఇద్దరు మైనర్లను జువెనైల్ జస్టిస్కోర్టు లో హాజరు పరిచినట్లు ఎస్ఐ వివరించారు.

నగల అపహరణపై ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం

బంగారు నగల అపహరణపై రఘుదేవపురం గ్రామానికి చెందిన ముత్తెపు నాగజ్యోతి బుధవారం సీతానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. భర్తతో కలిసి కూలిపనులు చేసుకుంటూ జీవిస్తున్నామని నాగజ్యోతి తెలిపిది. బుధవారం ఉదయం ఎప్పటిలానే కూలి పనులకు వెళ్లామన్నారు. తమ కుమార్తె తొమ్మిది గంటలకు ఇంటికి తాళం వేసి పాఠశాలకు వెళ్లిపోయిందని తెలిపింది. సాయంత్రం వచ్చే సరికి ఇంట్లోని నాలుగు జతుల బంగారు చెవిలీలు, ఒక బంగారు చైను, రూ.20 వేల నగదు అపహరణకు గురైనట్టు గుర్తించారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రూ.5 లక్షల నగదు అపహరణ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరంలో ఒక ఇంట్లో రూ.5కేజీల నగదు, పదిన్నర సవర్ల బంగారు నగలు అపహరణకు గురయ్యాయి. ఈ మేరకు కేసు నమోదైందని ఎస్ఐ జి.శ్రీనివాసరావు తెలిపారు.ఉండ్రాజవరం నిమ్మ తోటలో సీపాని చిరంజీవి, సీపాని విజయలక్ష్మిల కుటుంబం నివాసం ఉంటోంది. వారి కుమారుడి పెళ్లి నిమిత్తం ఇంట్లో రూ.5 లక్షల నగదు, పదిన్నర సవర్ల బంగారు నగలు ఉంచారు. మంగళవారం వారు బయటకు వెళ్లారు. ఈ సమయంలో వెనుక నుంచి ఇంట్లోకి చొరబడి బీరువాలో నగదు, నగలను అపహరించారు. దీంతో వారు పోలీసులను ఆశ్ర యించారు. ఘటనా స్థలాన్ని సిఐ తిలక్, పరిశీలించారు. క్లూస్ టీం వేలిముద్రలు సేకరించింది. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.

చోరీ చేసిన 50 సెల్ఫోన్ల రికవరీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం సర్కిల్ పరిధిలోని రామచంద్రపురం, మండపేట ప్రాంతాల్లో సెల్ఫోన్లు పోగొట్టుకున్న వారి ఫిర్యాదుల మేరకు వాటి రికవరీ కార్యక్రమం చేపట్టినట్లు డిఎస్పి రఘువీర్ బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి మొత్తం 50 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఫిర్యాదులు చేసిన వారి వివరాలు ఆధారంగా ఐఎంఐ నెంబర్ అనుసంధానం చేసి తిరిగి యజమానులకు వాటిని అందజేస్తామని ఆయనను వివరించారు. రామ చంద్రపురం, మండపేట సిఐలు సహకరించారని ఈ సందర్భంగా డిఎస్పి తెలిపారు. పలు సెల్ఫోన్లను ఆయా వినియోగదారులకు ఇప్పటికే అంజేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం సిఐ వెంకటనారాయణ, ద్రాక్షారామ ఎస్ఐ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం

రామచంద్రపురంలో వైసిపి జెండా ఆవిష్కరిస్తున్న పిల్లి సూర్యప్రకాష్

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో వైసిపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు వైసిపి పతకాలను ఆవిష్కరించారు.

అమలాపురం: స్థానిక హైస్కూల్ సెంటర్లో వైఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైసిపి కార్యకర్తలు నాయకుల నడుమ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, వైసిపి అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు పినిపే విశ్వరూప్. ఎంఎల్సి కుడిపూడి సూర్యనారాయణ రావు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, జడ్పిటిసి గెడ్డం సంపదరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు సంసాని బుల్లి నానీ. మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** వైసిపి ఆవిర్భావ దినోత్సవ బుధవారం పట్టణ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నియోజ కవర్గ వైసిపి ఇన్చార్జి జిల్లా యువజన విభాగ అధ్యక్షులు పిల్లి సూర్యప్రకాష్ వైసిపి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ గాదం శెట్టి శ్రీధర్, ఎంపీపీ అంబటి భవాని, మున్సిపల్ ఛైర్మన్ గాధంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **రావులపాలెం:** స్థానిక కొత్తపేట నియోజకవర్గం వైసిపి కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. ఆయన తొలుత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు కుడుపూడి శ్రీనివాసరావు, బోణం సాయిబాబు, తోరాటి సీతామహలక్ష్మి, మాజీ జడ్పిటిసి సభ్యుడు సాకా ప్రసన్నకుమార్, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం.** వైసిపి 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఉప్పలగుప్తంలో ఘనంగా నిర్వహించారు. వైసిపి స్థూపం వద్ద పార్టీ పతాకాన్ని జడ్పిటిసి గెడ్డం సంపదరావు ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు వంగా గిరిజ కుమారి,రైతు విభాగం జిల్లా అధ్యక్షులు జిన్నూరి వెంకటేశ్వరరావు,రైతు విభాగం మండల అధ్యక్షులు చిక్కం బాలయ్య, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చీకట్ల కిషోర్, పార్టీ మండల కార్యదర్శి పినిపే జయరాజ్, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, సర్పంచ్ లు యర్రంశెట్టి రామచంద్రరావు,పెయ్యల రాజ్ కుమార్ ,ఉప సర్పంచ్ మోకా శ్రీను, వైసిపి జిల్లా కార్యదర్శి, నిమ్మకాయల హనుమంత శ్రీనివాసరావు, నియోజకవర్గ సీనియర్ నాయకులు కుంచే రమణా రావు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ సీనియర్ నాయకులు కటకంసెట్టి ఆదిత్య కుమార్ ఆధ్వర్యంలో వైసిపి ఆవిర్భావ దినోత్సవాన్ని మండల శాఖ అధ్యక్షుడు బొలిశెట్టి భగవాన్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో రాజోలు జడ్పిటిసి సభ్యుడు మట్ట శైలజ, కెఎస్ఎన్.రాజు, కంచర్ల శేఖర్,పాటి శివకుమార్, గుబ్బల రోజారమణి, తాడి సహదేవ్ తదితరులు పాల్గొన్నారు నగరం హైస్కూల్ సెంటర్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ సర్పంచ్ నీతిపూడి గణేష్ బాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం పార్టీ ప్రతాకాన్ని ఆవిష్కరించి గణేష్ బాబు ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సమాఖ్య అధ్యక్షులు నెల్లి దుర్గాప్రసాద్, కొమ్ముల రాము, జోగి రామకష్ణ, తులా గోపాలకష్ణ,పాశర్లపూడి ఎంపిటిసి అంకాని వీరాంజనేయులు, తేతలి మోహనరెడ్డి, తోరం భాస్కర్, జక్కంపూడి వాసు తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతీ పరిధిలోని వైసిపి కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ను మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ కట్ చేశారు. కార్యక్రమంలో పితాని బాలకృష్ణ, నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్, పి.చిట్టిరాజు, కాశి ముని కుమారి, మోకా రామారావు, దొమ్మేటి అప్పారావు, బొంతు బుజ్జి బాబు, కర్నీడి రాధాకష్ణ, బొర్రా విష్ణు తదితరులు పాల్గొన్నారు. **మండపేట:** వైసిపి గ్రామ అధ్యక్షుడు పలివెల సుధాకర్ ఆధ్వర్యంలోర్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఏడిద సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, జడ్పిటిసి సభ్యుడు కురుపూడి భవాని రాంబాబు, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావు, నాయకులు పట్నాల నాగబాబు, తాతపూడి ఉషా రాజేష్, చొల్లంగి రామారావు, రామి శెట్టి శ్రీహరిబాబు తదితరులు పాల్గొన్నారు..



ఉప్పలగుప్తంలో వైసిపి ఆవిర్భావ దినోత్సవం

నేడు ప్రజాప్రతినిధులకు ఒకరోజు శిక్షణ

ప్రజాశక్తి - చాగల్లు

స్థానిక ప్రజాప్రతినిధులకు గురువారం ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరుగుతుందని ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి తెలిపారు. చాగల్లు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణా తరగతులకు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె కోరారు. గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ శిక్షణలో 2025-26 గ్రామపంచాయతీ వార్షిక ప్రణాళికలు తయారీ, మార్గదర్శకాలు వంటి వాటిపై అవగాహన కల్పిస్తామన్నారు. **ఉండ్రాజవరం:** స్థానిక ప్రజా ప్రతి నిధులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం ఎంపిడిఒ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం నిర్వహించ నున్నట్టు ఎంపిడిఒ వివివిఎస్.రామారావు తెలి పారు. ప్రజా ప్రతినిధులందరికీ ఈ శిక్షణ ఉంటుం దన్నారు. మండలంలోని స్థానిక సంస్థల నుంచి మండల స్థాయి వరకూ వివిధ స్థాయిల్లో ఉన్న ప్రజాప్రతినిధులతా హాజరవ్వాలని కోరారు.

తాడిపర్రు హైస్కూల్లో ఉత్సాహంగా ఫేర్ వెల్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని తాడిపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థులు ఫేర్ వెల్ పార్టీ పాఠశాల ప్రాంగణంలో ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం కోటిపల్లి సరోజిని మాటా డుతూ రానున్న పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, పాఠశాలకు మంచి పేరు తీసుకురా వాలన్నారు. విద్యార్థుల ఉన్నత భవిష్య త్తుకు పదో తరగతి పునాది వంటి దన్నారు. ఈ కార్యక్రమంలో సంప్ర దాయ దుస్తుల్లో బాలికలు, బాలురు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

NOTICE

In the Court of the V Addl. Judicial 1st Class Magistrate, Kakinada

O.S. No. 977/2024

Between:

Nulukurthi Veera Raghava Rao, S/o. late Krishna Murthy, D.No. 3-218, Indrapalem, Kakinada Rural Mandal, Kakinada ...*Plaintiff*

AND

Adapa Chakra Rao, S/o. Rama Rao, aged 51 years, Tapi Mastry, Adapa vari Veedhi, Karakuduru, Pedapudi (M), Kakinada Dt., ...*Defendant*

Whereas the Plaintiff filed the above suit the Plaintiff against and another for recovery of the suit loan and other reliefs. The above suit is posted **to 27-3-2025** for your appearance with your defendance if any **at 10.30 A.M.** on the above said date before the Hon'ble Court failing which the suit and will be heard determined with costs.

(By Order of the Hon'ble Court)

P.V.V.SATYANARAYANA MURTHY
Advocate, D.No. 2-36,
Madhura Nagar, Kakinada,
Cell: 9490645636

ఒరిజినల్ మార్కుల మెమోలు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, నల్లాకులవారిపాలెం గ్రామానికి చెందిన కోపెల్ల శేష సాయి పృధ్వి నాయుడు కు చెందిన ఒరిజినల్ బీ.టెక్ మార్కుల మెమోలు నెం- 17A81A0365 జిరాక్స్ నిమిత్తం నల్లాకులవారిపాలెం గ్రామం నుండి పెరవలి జాతీయ రహదారి మీద వస్తుండగా మార్గ మధ్యలో పడిపోయినవి. దొరికిన వారు క్రింది అడ్రస్కు అందజేయగలరు.

అడ్రస్:
కోపెల్ల శేష సాయి పృధ్వి నాయుడు
S/o. కోపెల్ల శ్రీనివాస్, డోర్ నెం -1-63
నల్లాకులవారిపాలెం గ్రామం
పెరవలి మండలం
తూర్పుగోదావరి జిల్లా పిన్ -534328
ఫోన్ -9398192317

దస్తావేజు పోయినది

నాకు చెందిన పిఠాపురం మండలం, లక్ష్మీనరసాపురం గ్రామము తాలూకు బెజవాడ సత్యవతి & అదర్స్ నుండి డో.నెం 4-22 రు, సర్వే నెం. 343 రు, చ॥గ॥ 145లు ల ఇంటికి చెందిన **ఒరిజినల్ దస్తావేజు తేదీ. 09-03-2025, ద. నెం. 210/2023 రు,** గలది ది. 04-03-2025 సం॥రం తేదీన లక్ష్మీ నరసాపురం గ్రామము నుండి నా భర్త గారికి చెందిన వెహికల్పై వెళుతుండగా కవరులో పెట్టిన ఒరిజినల్ దస్తావేజు విరవాడ గ్రామము మెయిన్రోడ్డు వద్దకు చేరుకొను సరికి చూచుకొనగా దారిలో ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది చిరునామాకు అందజేయగలరు.

అందజేయవలసిన చిరునామా:
సాన లక్ష్మావతి
W/o. శ్రీనివాసు, ఎల్.ఎన్.పురం
పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా
సెల్: 94936 52429

ఈ-పంట జాబితాను సరి చూసుకోవాలి

ప్రజాశక్తి-కడియం

ఈ-పంట సోషల్ ఆడిట్ లిస్టులో రైతుల వివరాలు సరి చూసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు సూచించారు. మండలం మాధవరాయుడు పాలెం రైతు సేవా కేంద్రంలో జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు, మండల వ్యవసాయ అధికారి కె.ద్వారకాదేవి మాధవరాయుడు పాలెం సర్పంచ్ అన్నందేవుల చంటి, రైతుల సమక్షంలో ఈ-పంట సోషల్ ఆడిట్ లిస్ట్ను మంగళవారం ప్రదర్శిం చారు. మాధవరావు మాట్లాడుతూ రైతుల పంట నమోదు వివరాల్లో ఏవైనా మార్పులు చేయాల్సి ఉంటే రైతు సేవా కేంద్రాల్లో ఈ నెల 18లోగా మార్చుకోవాల న్నారు.

నీటి తీరువా బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని రైతులంతా1432 ఫసలీ వరకు కట్టాల్సిన నీటి తీరువా బకాయిలను చెల్లించాలని తహశీల్దార్ పిఎన్డి.ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ ద్వారా బకాయిలను ఆన్లైన్లో చెల్లించి, రశీదు తీసుకోవాల న్నారు. ఆలస్యంగా చెల్లిస్తే వడ్డీ కట్టాల్సి ఉంటుం దన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని పది రోజుల్లోపు బకాయిలు చెల్లించాలన్నారు. 1433, 1434 ఫసలీలకు రైతుల బాకీ జాబితాల ఆన్ లైన్లో నమోదు ప్రక్రియ కొన సాగుతున్నందున, ప్రక్రియ పూర్తయిన వెంటనే వాటి బకాయిలు కూడా చెల్లించాల్సి ఉంటుందన్నారు.

రోడ్డున పడ్డ పశు వైద్య సిబ్బంది

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మూడేళ్లుగా 1962 హెల్ప్ లైన్ పశు వైద్య మొబైల్ క్లినిక్ వాహనాలను నిలిపేసి, కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించడంతో రోడ్డున పడఆడమని, తమను విధుల్లోకి తీసుకోవాలని పశువైద్య సిబ్బంది కోరుతున్నారు. ఏపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఫెడరేషన్, 1962 హెల్ప్ లైన్ వెటర్నరీ మొబైల్ క్లినిక్ యూనియన్ సమావేశం స్థానిక యుటిఎఫ్ హోమ్లో బుదవారం జరిగింది. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.హేమసుందర్, కె.రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి బివిఎన్.పూర్ణిమరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పశు వైద్య మొబైల్ క్లినిక్ కార్మికులకు న్యాయం చేయాలన్నారు. తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసు కోవాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తారని హెచ్చరించారు. అనంతరం తూర్పు గోదావరి జిల్లా నూతన కమిటీని ఎన్ను కున్నారు. .గౌరవధ్యక్షునిగా బివిఎన్. పూర్ణిమరాజు, అధ్యక్షునిగా ఎ.హేమ సుందర్, ప్రధాన కార్యదర్శిగా కె.రాజేష్, ఉపాధ్యక్షులుగా జి.రాజారత్నం, ఎ.సాయిశ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలుగా ఉపేంద్ర, బి.గోవిందరాజు, కోశాధికారిగా కె.సురేంద్రలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఓపెన్ ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలో బుధవారం ఓపెన్ ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డిఎస్ఇఒ కె.వాసుదేవరావు తెలిపారు. గణితం, చరిత్ర పరీక్ష జరిగిందన్నారు. 21 పరీక్ష కేంద్రాలలో అధికారులు తనిఖీ చేశారన్నారు. 1,760 విద్యార్థులకు 1,611 మంది హాజరయ్యారన్నారు. చరిత్ర పరీక్షకు మొత్తం 451 విద్యార్థులకు 405 మంది హాజరయ్యారన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, చిలకపాడు
ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా

టెండరు ప్రకటన

రిక.నెం. /2025 తేది.10-03-2025

తూర్పుగోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, చిలకపాడు గ్రామపంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు అనగా ది. 01-04-2025 నుండి 31-03-2026 వరకు ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు టెండర్లు పిలుచుటకు ది. 17-03-2025 వరకు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు ఉదయం 10.30 లకు టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, లేక అధిరానం ఇవ్వబడిన వారిచే గాని టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ నందు చూపబడిన టెండర్లు డిపాజిట్లు చెల్లించి రశీదు జతపరచవలెను. ఇతర వివరములు కార్యాలయం పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1	ప్రజారోగ్య పారిశుద్ధ్య నిర్వహణ - 3	రూ. 100/- (1కి)
2	రక్షిత మంచినీటి పథకములు నిర్వహణ - 2	రూ. 100/- (1కి)
3	వీధి దీపములు రిపేరు చేయుటకు - 1	రూ. 100/- (1కి)
4	బుక్స్ & స్టేషనరీ సామాన్లు సరఫరా	రూ. 200/-
5	విద్యుత్ విడి పరికరములు కలెక్టర్ అప్రూవల్ ఆథరైజ్డ్ డీలర్లు మాత్రమే	రూ. 200/-
6	పి.హెచ్. సామానులు సప్లయి	రూ. 200/-

పై అయిటముల కాలపరిమితి 2025-2026 అనగా 01-04-2025 నుండి 31-03-2026 వరకు.

సం/- **టి.వి.సూర్యకుమారి,** సర్పంచ్, గ్రామపంచాయతీ, చిలకపాడు, ఉండ్రాజవరం, తూర్పుగోదావరి జిల్లా
సం/- **చోళ్ళ రాజు,** పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతీ, చిలకపాడు, ఉండ్రాజవరం, తూర్పుగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయం, ఏడిద

టెండరు ప్రకటన

రిక.నెం. 20/2025 తేది.12-03-2025

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలంలోని ఏడిద గ్రామపంచాయతీకి 2025-2026 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు యా దిగువ చూపిన అయిటములు దాఖలా సామాగ్రి సరఫరా చేయుటకు ది. 24-3-2025వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3.00 గం॥ల వరకు టెండర్లు స్వీకరించబడును. తదుపరి మధ్యాహ్నం 3.30 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదార్లు సమక్షమున సీల్డు టెండర్లు తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు నిర్ణీత ధరావత్తు చెల్లించి క్రమమైన రశీదు పొంది రశీదును టెండరు దరఖాస్తుతో జతపర్చి దాఖలు చేయవలెను. మిగిలిన కార్యాలయం పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. టెండర్లు ఆమోదించుటకు గాని, నిరాకరించుటకు గాని పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు.

షెడ్యూలు-1

వ.నెం.	టెండరు వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1	2025-2026 సం॥రంనకు కార్యాలయమునకు అవసరమగు స్టేషనరీ సరఫరా చేయుటకు	రూ. 500/-
2	2025-2026 సం॥రంనకు అవసరమగు ప్రజారోగ్య సామాగ్రి మరియు క్రిమి సంహారక మందులు సరఫరా చేయుటకు	రూ. 500/-
3	2025-2026 సం॥రంనకు అవసరమగు చేతి పంపుల విడిభాగములు సరఫరా మరియు రక్షిత మంచినీటి సరఫరా పథకమునకు విడిభాగములు సరఫరా చేయుటకు	రూ. 500/-
4	2025-2026 సం॥రంనకు అవసరమగు వీధి విద్యుత్ పరికరాల (ఎలక్ట్రికల్) విడిభాగములు సరఫరా చేయుటకు	రూ. 500/-
5	2025-2026 సం॥రంనకు ప్రజారోగ్య పనులు చేయుటకు గాను 20 మంది సిబ్బంది (ప్రతి మనిషి విడివిడిగా దాఖలు చేయవలెను)	రూ. 100/-
6	2025-2026 సం॥రంనకు చేతి పంపుల రిపేరు చేయుటకు గాను ఒక మనిషి సేవలు	రూ. 100/-
7	2025-2026 సం॥రంనకు రక్షిత మంచినీటి పథకం ఆపరేటు చేయుటకు గాను ముగ్గురు సేవలు (ప్రతి మనిషి విడివిడిగా దాఖలు చేయవలెను)	రూ. 100/-
8	2025-2026 సం॥రంనకు కార్యాలయ నెట్ వాచ్మెన్ సేవలు ఒక మనిషి	రూ. 100/-
9	2025-2026 సం॥రంనకు శానిటరీ మేస్త్రీ ఒక మనిషి సేవలు	రూ. 100/-
10	2025-2026 సం॥రంనకు ట్రాక్టరు డ్రైవరు సేవలు - 2 (ఇద్దరు)	రూ. 100/-
11	2025-2026 వీధి విద్యుత్ దీపముల రిపేర్ సేవలు చేయుటకు గాను ఒక మనిషి సేవలు	రూ. 100/-

గమనిక: 1. అయిటం నెం. 5, 6, 7, 8, 9, 10, 11 నకు ప్రస్తుతం పనిచేయువారు దాఖలు చేయు టెండర్లుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడును. 2. అయిటం నెం. 10 నకు టెండరు దాఖలు చేయగోరు వారు ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కల్గిన వారై ఉండవలెను.

సం/- **పి.శ్రీనివాస్,** పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతీ, ఏడిద
సం/- **బూరిగ ఆశీర్వాదం,** సర్పంచ్, గ్రామపంచాయతీ, ఏడిద

నోటీసు

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No. 2/2023 in O.S. No. 140/2019

Between:

రిమ్మలపూడి అమ్మాజి, భర్త: వీర్రాజు, హిందువు, వయస్సు 48 సం॥లు, హౌస్ వైఫ్, డోర్ నెం. 22-4-6, మండపేట, తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కోనసీమ జిల్లా), ఆంధ్రప్రదేశ్, ఆలమూరు JCJ. **-పిటీషనర్/ డిక్రీ హోల్డర్**

మరియు

తేజోమూర్తుల వల్లి కామేశ్వరి సుబ్బలక్ష్మి, భర్త: తేజోమూర్తుల శ్రీనివాసరావు (లేటు), హౌస్ వైఫ్, డోర్ నెం. 47-4-31, మండపేట, తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కోనసీమ జిల్లా), ఆంధ్రప్రదేశ్, ఆలమూరు JCJ. **-రెస్పాండెంట్/ జడ్జిమెంట్ డెబ్టర్**

పై పిటీషనర్ డిక్రీ బాకీ వసూలు నిమిత్తం రెస్పాండెంట్/ జడ్జిమెంట్ డెబ్టర్ భర్త అయిన తేజోమూర్తుల శ్రీనివాసరావు గారి డెత్ బెనిఫిట్స్ను I.A. No. 531/2019 in O.S. No. 140/2019 రూగా తోడజప్తు చేసిన వాటిని గార్నిషీ వద్ద నుండి పై కోర్టు వారికి పంపించమని పై E.P. గ్రంధమును దాఖలు చేసియున్నారు. సదరు పై E.P. గ్రంధములో మీకు పలుమార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు వాటిని తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున, పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియపరచవలసినదిగా పై కోర్టు వారు ఆదేశించినందున, మీకు ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా, పై E.P. గ్రంధములో మీకు ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే, **తేదీ 28-03-2025వ తేదీన పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని ఉదయం గం॥ 10.30 నిమిషములకు** హాజరై మీ వాదనను తెలియపరచుకోవలెను. లేని యెడల పై కోర్టు వారు మీకు పరోక్షముగా నిర్ధారించబడునని మీకు తెలియపరచడమైనది.

వి.ఎస్.ఎన్.చౌదరి
అడ్వకేట్, మండపేట-533308

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

Arbitration Appeal No. 7/2023

Between:

Seva Sugunakar ...*Appellant*

AND

M/s. Shriram Finance Limited & 2 others ...*Respondents*

R-2: Chaganti Hari Vishnu, S/o. Veerabhadra Rao, D.No. 2-50/A, Near Vinayaka Temple, Rayapalli Village, Addateegala Mandal, A.S.R. District. ...*2nd Respondent*

పై నెంబరు పిటిషన్లో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 01-4-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్లో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటిషన్ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **జి.వి.వి.సత్యనారాయణ**
12-3-2025 అడ్వకేట్, రాజమండ్రి

ఎంపిపి కుటుంబానికి మాజీ మంత్రి విశ్వరూప్ పరామర్శ

ప్రజాశక్తి - ఆలమూరు

మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పాలెపు లక్ష్మి ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ పరామర్శించారు. బుధవారం పల్లం గ్రామంలోని ఎంపిపి ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె భర్త ధర్మరావును కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లం సర్పంచ్ మాల్లాడి వీరబాబ్జి, వైసిపి నాయకులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

పరీక్షలకు 16 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - చాగల్లు, తాళ్లపూడి

చాగల్లు, తాళ్లపూడి మండలాల్లో బుధవారం జరిగిన ఇంటర్ పరీక్షలకు 16 మంది గైర్హాజరయ్యారు. చాగల్లు శ్రీవెలగపూడి రామకృష్ణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జరిగిన ద్వితీయ సంవత్సరం పరీక్షలకు ఐదుగురు గైర్హాజర్యారని ప్రిన్సిపల్ కె.పావని తలెఇపారు. 104 మంది విద్యార్థులుకు 99 మంది హాజరయ్యారన్నారు. తాళ్లపూడిలో 11 మంది విద్యార్థులు ఆబ్సెంట్ అయ్యారని ఎగ్జామ్ చీఫ్ గౌరీనాథ్ తెలిపారు. వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 210 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా, 199 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని చీఫ్ తెలిపారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు కాకినాడ జిల్లా, పేర్రాజుపేట కాపురస్తులు శ్రీ కోసూరి శేషారావు గారి కుమారుడు **కోసూరి మాధవరావు** అనువారు మాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియజేయునది ఏమనగా,

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి శ్రీ ముమ్మిడి వీరరాఘవులు గారి కుమారుడు ముమ్మిడి దుర్గరాజు గారి యొక్క స్వార్జిత బాపతు ఆస్తి అయి ఉన్నది. అనగా వారు ది.18-06-2011 సం॥రం తేదీన రావికొండలరావు రాగాల గారి తరపున పవర్ ఆఫ్ అటార్నీ హోల్డరు అయినటువంటి చోడిశెట్టి శ్రీనివాసరావు గారి వద్ద క్రయం పొంది క్రయ దస్తావేజు నెం.**4840/2011**రుగా రిజిష్టరు పొందినటువంటి ఆస్తి అయిఉన్నది. సదరు ఆస్తిని వారు అమ్మజూపగా మా క్లయింటు కొనుగోలు చేయుటకు ఒప్పందం కుదుర్చుకొని కొంత రొక్కము అడ్వాన్సు రూపేణా వారికి ఇచ్చి క్రయ అగ్రిమెంటు పొంది యున్నారు. కావున ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు గాని, కోర్టు జప్తులు గాని, తనఖాలు గాని మరియే ఇతర ఆక్షేపణలు ఉండియున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి ఒక వారం రోజులలోపు సరియైన సాక్ష్యాధారములతో ఈ క్రింది చిరునామాకు లిఖిత పూర్వకంగా తెలియజేయవలెను. ఎట్టి అభ్యంతరములు రాని యెడల సదరు ఆస్తి నిష్పేచీ ఆస్తిగా భావించి మా క్లయింటు సదరు ఆస్తిని కొనుగోలు చేసి క్రయదస్తావేజు పొందుదురు అని తెలియజేయడం అయినది. గడువు తేదీ తరువాత వచ్చు అభ్యంతరములు మా క్లయింటును ఏ విధంగానూ బైండు చేయజాలవు అని తెలియజేయడమైనది.

షెడ్యూలు: కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ సబ్-రిజిస్ట్రారులో చేరిన, ఎస్.అచ్యుతాపురం గ్రామం తాలూకా, మధురానగర్లో స.నెం.162రులో ప్లాటు నెం.794రు తాలూకు చ॥గ॥ 209లు ఖాళీ స్థలమునకు హద్దులు కొలతల వివరములు:

తూర్పు: అ॥ 57లు - ప్లాటు నెం.793రు స్థలం, **పడమర:** అ॥ 57లు - ప్లాటు నెం.795రు స్థలం, **ఉత్తరం:** అ॥ 33లు - 33 అ॥లు వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** అ॥ 33లు - ప్లాటు నెం.782రు స్థలం. సదరు హద్దుల మధ్యస్థము అయిన చ॥గ॥ 209లు ఖాళీ స్థలము అందలి సర్వం సహా.

కాకినాడ
ది.12-03-2025

మల్లిపూడి కనకదుర్గ
పాకలపాటి అశోక్బాబు
న్యాయవాదులు, డో.నెం.7-8-2, రామారావుపేట
కాకినాడ - 533 004, సెల్: 9059969688

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 30/2023

Between:

1. Satyavolu Sandhya
2) Satyavolu Suneetha ...*Plaintiffs*

AND

D-5: Thota Veera Venkata Manikumar, S/o. Veera Venkata Satyanarayana, Hindu, aged 27 years, Business, R/o. D.No. 13-171/1, Juvvaladoddi Village, Biccavolu Mandal, E.G.District. ...*5th Defendant*

పై నెంబరు దావాలో 5వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 25-3-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి **జి.వి.రామలక్ష్మి**
12-3-2025 అడ్వకేట్స్, రాజమండ్రి